నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

శనివారం | నవంబర్ 16, 2024 | www.navatelangana.com

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయము చంద్రశేఖర్ కాలనీ నందు రెండవ రోజు పుస్తక ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్. చిరంజీవిలు మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న పాఠకులు మానసిక ప్రశాంతత ఏర్పరుచుకొని లక్ష్యసాధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథ పాలకులు పట్టెం.మధు సిబ్బంది స్వామి,గంగారం పాఠకులు పాల్గొన్నారు.

ఇంటికి గేటు బిగించనీయటం లేదని మహిళ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-రామారెడ్డి



ఇంటికి గేటు బిగించనీయటం లేదని మనస్తాపం చెంది ఓ మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన చెట్టుకూరి సాయవ్వ ఇంటిక గేటు బిగించుకోనివ్వకుండా, పక్కింటి వారు అడ్డుకుంటుండటంతో కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో శుక్రవారం మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. కాగా ఈ ఘటనపై ఇప్పటి వరకు ఫిర్యాలు అందలేదని పోలీసులు తెలిపారు.



నిప్పుతో ముప్పు

వరి కొయ్యలకు నిప్పు పెడుతున్న రైతులు

- భూసారం తగ్గి దిగుబడులపై తీవ్ర ప్రభావం
- నష్టాలపై వారికి అవగాహన కల్పించడం అంతంతే
- భూసారం పెరుగుతదనే భావనతో నిప్పు పెడుతున్న పలువురు రైతులు
- నిప్పు పెట్టిన సమయంలో చోటుచేసుకుంటున్న ఇతరాత్ర ప్రమాదాలు

వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో అటు పర్యావరణానికి, ఇటు భూసారానికి పెను ముప్పు వాటిల్లు తుంది. ప్రతిసీజన్‌లో వరి కోతలు పూర్తయిన తర్వాత.. వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. దున్నే సమయంలో కొయ్యలు అడ్డుతగులుతుండటంతో పాటు.. కొయ్యలను కాల్చడంతో వెలువడే వ్యర్థాలు పంటకు ఉపయోగపడుతున్నాయనే భావనతో చాలా మంది రైతులు వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. అయితే నిప్పుతో నష్టమే తప్ప ఎలాంటి ఉపయోగమూ లేదని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అయితే రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతుండటంతోనే వరి కొయ్యలకు ప్రతేటా నిప్పు పెడుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

-నవతెలంగాణ, లింగంపేట్

పంటల కోతలు పూర్తయి ధాన్యం కొనుగోలు కొనసాగుతున్న విషయం విధితమే. అయితే రబీ సాగు సన్నద్ధంలో భాగంగా రైతులు తమ కమతాల్లో పంట అవశేషాలను తొలగించే ప్రయత్నంలో ఉన్నారు. అయితే ఎక్కువ మంది రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టి తొలగించుకునే ప్రయత్నమే చేస్తున్నారు. కొయ్యలకు నిప్పు పెట్టడంతో పర్యావరణానికి హాని కలగడంతో భూసారం దెబ్బతింటుంది. క్రమంగా తమ పొలాలు మట్టిదిబ్బగా మారే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. అయితే నిప్పు పెట్టిడంతో కాలిన వ్యర్థాలు పంట భూసారం పెంచుతుందని, ఎరువులా ఉపయోగ పడుతుందని చాలా మంది రైతులు భావిస్తున్నారు. దీంతో ప్రతి పంటకు నిప్పు పెడుతూనే ఉంటున్నారు. దీనికి తోడు వరి కొయ్యలు అదే విధంగా వదిలేస్తే దున్నే సమయంలో, నాట్లు వేసే సమయంలో కొయ్య దుబ్బలు పైనకి తేలి ఇబ్బందులు పెడుతాయనే ఆలోచనతోనే నిప్పు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు.

తీవ్ర నష్టం.. ప్రమాదాలు

పంట కొయ్యలను నిప్పు పెట్టడంతో ఉపయోగాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయి. అటు పర్యావరణం కలుషితం కావడంతో పాటు భూసారం తగ్గుతుంది. పంటకు మంచి చేసే పురుగులు కాలిపోతుండటంతో పాటు భూమి లవణాలు కోల్పోతుంది. భూమిలో ఉండే పోటాషియం, కార్బన్ పూర్తిగా దెబ్బతింటాయి.. భూమి సారం ఇంతింతి కోల్పోతూ దిగుబడుల మీద తీవ్ర తీవ్ర ప్రభావం చూపుతాయని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. పూర్తిగా రసాయనిక ఎరువులను వాడాల్సి వస్తుందని, భూసారం క్రమంగా దెబ్బతింటూ పొలాలు మట్టిదిబ్బలుగా మారే ప్రమాదమూ లేకపోలేదు. పొలాల్లో మంట పెట్టే సమయంలో పలుమార్లు ఇతర ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పొలాల్లో ఉండే బోర్ల వైర్‌లు కాలిపోతున్నాయి. రోడ్డు పక్కన మంటలు అంటుకుంటూ పక్క పొలాలకు వెళ్తూ గడ్డివాములు కాలిపోతున్నాయి. వాహనదారులు సైతం పొగతో ప్రమాదాల బారిన పడుతున్నారు.

అవగాహన కల్పించడంలో విఫలం

ఇతర జిల్లాలతో పోలిస్తే.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు పంటకు నిప్పు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం కోయ్యలను కోసే యంత్రం కూడా అందుబాటులోకి వచ్చింది. దాంతో కోపించిన తర్వాత సైతం పంటకు నిప్పు పెడుతుండటం గమనార్హం. ఇంత జరుగుతున్నా.. వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. దీని వల్ల నష్టాలను నిర్దిష్టంగా రైతులకు వివరించగలితే రైతుల ఆలోచనలు మారే అవకాశం ఉంది. ఇతర జిల్లాల్లో ఏ విధంగా వరి కొయ్యలను దుక్కిదున్నారో రైతులకు క్షేత్రపర్యటనకు తీసుకెళ్తే మార్పు వచ్చే అవకాశం ఉంది. కానీ అలాంటి చర్యలు చేపట్టకపోవడంతో సాంప్రదాయంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టడం కొనసాగుతూనే ఉంది.

అలా కాకుండా కోత కోసి పొలంలో నీరు వదిలి గడ్డి, కొయ్యలు మురిగేలా చేస్తే పంటకు ఎరువుగా ఉపయోగపడే అవకాశం ఉంది. పంటకు నీరు పెట్టి దుక్కిదున్నిన కొద్ది రోజుల తర్వాత వరి గడ్డి కుళ్లిపోయి భూమికి, పంటకు సేంద్రియ ఎరువుగా ఉపయోగ పడనుంది. ఈ విషయమై ఇకనైనా అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

అవగాహన కల్పిస్తున్నాం
అనిల్ కుమార్.
వ్యవసాయ అధికారి

రైతులు వరి కోయ్యలకు నిప్పు పెట్టడం వల్ల లాభాల కంటే ఎక్కువ నష్టాలు రైతులకు వస్తాయి. భూసారం తగ్గిపోయి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. భూమిలో లవణాలు, పంటలకు మేలు చేసే పురుగులు అంతరించి పోతున్నాయి. గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

కనుచూపు మేర కాలుష్యం

నవతెలంగాణ-పోతంగల్



వరి ధాన్యం యంత్రాలతో కోసిన తరువాత, గడ్డి పశువులకు మేతగా వాడేవారు. కాని ప్రస్తుతం పల్లెల్లో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం వ్యవసాయంలో యంత్రాల ఉపయోగం ఎక్కువై, తక్కువ సమయంలోనే ఎక్కువ పని చేస్తుండడంతో, పంట వ్యర్థాలు పొలంలోనే ఉంటున్నాయి. రైతులు వాటిని ఉపయోగించే బదులు, తగులపెడుతున్నారు. దీనివలన కాలుష్యంతో పాటు, పల్లెల్లో ఎక్కడ చూసినా బూడిద ఇండ్లల్లో కనిపిస్తుంది. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, పర్యావరణ ప్రేమికులు రైతులకు వ్యర్థాలపై అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

తరుగు పేరుతో మోసాలు

- రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ-లింగంపేట్



తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాల వద్ద తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఈ మోసంలో కొందరు రైస్ మిల్లర్లు విచ్చలవిడిగా తరుగు పేరిట అధిక దోపిడీ చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తరుగు ఇస్తేనే అన్‌లోడ్ చేస్తామని మిల్లర్లు రైతులకు ఫోన్లు చేసి మరి బ్లాక్ మెయిల్ చేస్తూ క్వింటాకు 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఇలాంటి చర్యలను జిల్లా కలెక్టర్ దర్యాప్తు చేసి అలాంటి రైస్ మిల్లులపై చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. రైతుల కష్టాన్ని దోచుకుంటున్న రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా లింగంపేట్ మండలంలో కొనుగోలు కేంద్రంలో నుంచి 702 ధాన్యం బస్తాల లోడ్‌తో లారీ మాచారెడ్డి మండలంలోని భవానిపేట్‌లో గల ఓ రైస్‌మిల్‌కు తరలిస్తే.. అక్కడ 696 బస్తాలని రాసిచ్చారని, దీంతో ఒక్క రైతు నుంచే 7 బస్తాల తరుగుపేరిట దోచుకుంటున్నారని తెలిపారు. ప్రతేడూ ఇదే విధంగా కొనుగోలు సమయంలో రైస్‌మిల్లులు రైతులను నిలువునా ముంచుతున్నారని, ఇప్పటికైనా అధికారులు దర్యాప్తు జరిపి రైస్‌మిల్లర్లపై చర్యలు తీసుకొని రైతుల్కఉ న్యాయం చేయాలని కోరారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేపడతామని తెలిపారు.

విద్యుత్ శాఖ సిబ్బందిపై మహిళ దాడి

నవతెలంగాణ-బోధన్



గాయపడ్డ అధికారి నవీన్

బోధన్ మండలం ఉట్‌పల్లి గ్రామంలో అసిస్టెంట్ లైన్‌మెన్‌పై మహిళ దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ లైన్ మెన్ నవీన్.. విద్యుత్ శాఖ అధికారులతో కరెంట్ మీటర్ల పరిశీలనకు ఉట్‌పల్లి గ్రామానికి వెళ్లారు. గ్రామంలోని ఒక ఇంట్లో అనధికారికంగా విద్యుత్ వాడుతున్నారని గుర్తించిన ఏఎల్‌ఎం కరెంట్ తీగలను తొలగించడానికి ప్రయత్నించారు. ఆ ఇంటి యజమాని సాయమ్మ అనే మహిళ ఏఎల్‌ఎం నవీన్ పై కర్రతో దాడి చేసింది. ఈ దాడిలో ఏఎల్‌ఎం నవీన్ తీవ్రంగా గాయపడ్డాడు. విధి నిర్వహణలో ఉన్న తనపై దాడి చేసిన ఘటనలో బాధితుడు నవీన్ బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు.

నిండుకుండలా ఎస్సారెస్పీ

- 804 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా.. అదే స్థాయిలో కాలువలకు నీటి విడుదల
- నిజాంసాగర్ ప్రాజెక్టుకు సైతం పూర్తిస్థాయి నీటిమట్టం



పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరడంతో నిండుకుండను తలపిస్తున్న ఎస్సారెస్పీ

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

ఉత్తర తెలంగాణ వరదప్రదాయిని ఎస్సారెస్పీ నిండుకుండను తలపిస్తుంది. పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరడంతో రబీ సాగుకు నీటి ఢోకా లేదని చివరి తడులకు సైతంనీటిని అందజేస్తామని ఇది వరకే అధికారులు ప్రకటించిన విషయం విధితమే. కాగా ప్రస్తుతం ప్రజెక్టులకు స్వలంగా 804 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా.. అదే స్థాయిలో నీటిని కాలువల ద్వారా విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు (80.50 టీఎంసీలు) కాగా ప్రస్తుతం ఆదే స్థాయిలో నీరు నిల్వ ఉంది. కాగా జూన్ 1వ తేదీ నుంచి ఆదివారం వరకు ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టుకు మొత్తంగా 279.28 టీఎంసీల నీరు వచ్చి చేరగా.. దిగువకు 206.184 టీఎంసీల నీటిని విడుదల చేశారు.

నిజాంసాగర్ ప్రాజెక్టుసైతం..



నిజాంసాగర్ ప్రాజెక్టు

ఉమ్మడి జిల్లా వరప్రదా యినిగా పేరుగాం చిన నిజాంసాగర్ ప్రాజెక్టు సైతం ఈసారి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదతో పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుంది. సెప్టెంబర్ నెలలో గేట్లు సైతం ఎత్తి దిగువకు విడుదల చేసిన విషయం విధితమే. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405 అడుగులు (17.802 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1404.92 అడుగుల(17.687 టీఎంసీల) నీరు నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరడంతో నిండుకుండను తలపిస్తుంది.

తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్
- ఆర్మూర్‌లో కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

అక్రమంగా తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను తిరిగి వీధిలోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. పట్టణ ప్రెస్ క్లబ్ యందు శుక్రవారం కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలని, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమంగా తొలగించడానికి ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ మాట్లాడారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల యందు మధ్యాహ్న భోజన కర్మికులను బియ్యం లో పురుగులు ఉన్నాయని నెపంతో తొలగించారని, బలమైన కారణం లేకుండా తొలగించిన కార్మికురాలను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అక్రమ తొలగింపు ఆపాలని హెచ్‌ఎం వనజ రెడ్డిని డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ చేసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈనెల 18న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. ఈనెల 21న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని కోరాయి. మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకపక్క బిల్లులూ రాక నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతు న్నాయని, ఈ సమయంలో ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా వారిని తొలగించడం సరికాదని, సమస్య పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ కుమార్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఈడ గొట్టి సాయిలు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్, పియుసిఐ జిల్లా అధ్యక్షుడు ముత్తన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్, పిడిఎస్యు నాయకులు ప్రిన్స్ మాట్లాడారు. నాయకులు కుతాడి ఎల్లయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు సుజాత, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురునానక్ జయంతి

- భారీ శోభాయాత్ర, ఆకట్టుకున్న విన్యాసాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



నగరంలోని గాజుల్‌పేట్‌లో గల గురుద్వారాలో గురునానక్ 555 జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి గురుద్వారాలో సంకీర్తన, గురు గ్రంథ పఠనం కొనసాగింది. గురు గ్రంథ్ ఔన్నత్యాన్ని భక్తులకు వివరించారు.గురునానక్ చూపిన మార్గంలో లోకహితం ఆకాంక్షించాలని తెలిపారు. సిక్కులు తమ సాంప్రదాయాలను పాటిస్తూ గురు గ్రంథంలోని విషయాలను జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాదంలో పెద్ద సంఖ్యలో సిక్కులు గురుద్వార్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. గురునానక్ జయంతి సందర్భంగా గురుద్వారాలో ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, నుడా చైర్మన్ కేశవేణు , సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌సింగ్ గురుద్వార్‌లో ప్రత్యేక పూజలు చేశారు. సిక్కులు నుడా చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. పెద్ద సంఖ్యలో సిక్కులు పాల్గొన్నారు. సాయంత్రం గురుద్వారా నుంచి పెద్ద బజార్, నెహ్రూ పార్క్ అహ్మదీబజార్ మీదుగా శోభాయాత్ర సాగింది. వారి విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అభివృద్ధికి ఎమ్మెల్యే అడ్డుపడుతుండు

- అధికారులపై వేధింపులు పెరుగుతుండటంతో లీవ్‌లు పెడుతున్నారని కాంగ్రెస్ నాయకుల ఆరోపణ

నవతెలంగాణ- పాల్వంచ(కామారెడ్డి)

కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణారెడ్డి అడ్డుపతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. అధికారులను పని చేసుకోనీయకుండా ఇబ్బందులు, వేధింపులకు పాల్పడుతుండటంతో వారు సెలవులు పెట్టి వెళ్లిపోతున్నారని ఆరోపించారు. పాల్వంచ మండల కేంద్రంలో పార్టీ మండల మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, సొంత మ్యానిఫెస్టో ప్రవేశ పెట్టి సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పి తప్పించుకు తిరుగుతున్నారి అన్నారు. సొంత నిధులతో చేస్తానన్న అభివృద్ధి చేయడం లేదని, ప్రభుత్వం అభివృద్ధి చేస్తే అడ్డుకుంటున్నాడని అన్నారు. ఇక తనని వదిలే ప్రసక్తే లేదని, ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడ నిలదీస్తూ అడ్డుకుంటామని అన్నారు. ఎన్నికల వరకే పార్టీలు.. తర్వాత అధికారంలో ఉన్న పార్టీతో కలిసి అభివృద్ధిలో పోటీ పడాలి తప్ప అడ్డుకోవడం తగదని అన్నారు. సమగ్ర సర్వేలో అందరూ తమ వివరాలు తెలియజేసి ప్రభుత్వ పథకాలను అందుకోవాలనీ, కొందరు లేనిపోని అపోహలు సృష్టించి అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు.

కార్తీక పున్నమి దీపారాధనలు

- సందర్శకులతో కిటకిటలాడిన ఆలయాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న పలువురు

కార్తీక మాసం పౌర్ణమి వేడుకలు జిల్లా వ్యాప్తంగా మహిళలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇండ్లల్లో తులసి చెట్లకు పూజలు చేశారు. నీలకంఠేశ్వర ఆలయంలో దీపోత్సవం నిర్వహించారు. బిల్వపత్ర అర్చనలు, అభిషేకాలతో పరమశివుని కొలిచారు . ఇళ్లల్లో భక్తిశ్రద్ధలతో తులసి వివాహం వైభవంగా నిర్వహించారు. స్వస్తిక్ శివలింగం ఆకృతులలో ప్రమిదలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. తేనె సాయిబాబా ఆలయంలో విశేషంగా పూలతో శివలింగాన్ని ఆవిష్కరించి అఖండ భజన నిర్వహించారు. న్యాల్కల్ రోడ్ లలితా దేవి ఆశ్రమ ఆలయంలో భక్తిశ్రద్ధలతో తులసి వివాహం వైభవంగా నిర్వహించారు. శంభుని గుడి మనో కామేశ్వరి ఆలయం ఉమామహేశ్వర ఆలయం ఓంకార ఆలయము కోటగల్లీ మార్కండేయ మందిరము తదితర ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
శనివారం | నవంబర్ 16, 2024 | www.navatelangana.com

డిసిసిబి వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం


సన్మానిస్తున్న జలాల్‌పూర్ గ్రామస్తులు

నవతెలంగాణ-బాల్కొండ

డిసిసిబి వైస్ చైర్మన్ నల్లా చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం బాల్కొండ మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలో శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి వైస్ చైర్మన్‌ను జలాల్‌పూర్ వీడీసీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ డైరెక్టర్ క్యాతం కిషన్ గౌడ్, లిఫ్ట్ చైర్మన్ గడ్డం గంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గడచంద కల్పన అనిల్, మాజీ ఉప సర్పంచ్ లింబారెడ్డి, మాజీ వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

- బైపాస్ రోడ్ లో ఘటన

నవతెలంగాణ కంఠేశ్వర్

నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో శుక్రవారం ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్క గుంతలోకి దూసుకుపోయింది. నిజామాబాద్ డిపో-1 కు చెందిన బస్సు ప్రమాదానికి గురి కాగా, బస్సు ముందు అద్దాలు ధ్వంసం అయ్యాయి. ప్రయాణికులకు సురక్షితంగా ఉన్నారు. సుమారు 25 మంది బస్సులో ప్రయాణిస్తుండగా, ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురికి మాత్రమే స్వల్ప గాయాలయ్యాయి. ఒక్కసారిగా రోడ్డుపై నడుస్తున్న బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు తీసుకోకపోవడంతో బస్సులో ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. డ్రైవర్ బస్సు నడుపుతుండగా బిపి తగ్గడంతో డ్రైవర్ కి కళ్ళు బైర్లు కమ్మాయి. దీంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆదిశగా వెళ్తున్న వాహనదారులు, స్థానికులు ప్రయాణికులు బస్సుల నుంచి బయటకు రావడానికి సహకరించారు.

కాలనీలో కుక్కలు... ఇళ్లల్లో కోతులు




నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ పట్టణ వ్యాప్తంగా కుక్కలు, కోతుల బెడద తీవ్రమైంది. కాలనీవాసులు భయాందోళనకు గురవుతూ వాటి నుండి రక్షించాలని కోరుతున్నారు. ముఖ్యంగా పట్టణంలో సిద్దుల గుట్ట విస్తరించి ఉన్న కాలనీల్లో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. ప్రతినెల కుక్క, కోతుల వల్ల గాయపడిన వారి సంఖ్య 200 కు పైగానే ఉంటుంది.

పట్టణంతోపాటు మున్సిపల్‌లో విలీనమైన పెర్కిట్, మామిడిపల్లి లతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కాలనీలలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వాటిని అరికట్టడానికి మున్సిపల్ అధికారులు 10 లక్షలు నిధులు వెచ్చించి ఏబిసి (యానిమల్ బర్త్ కంట్రోల్) చేసేందుకు ఒప్పందం కుదుర్చుకొని ఒక్కొక్క కుక్కలను పట్టడానికి 1800 ఖర్చుతో శస్త్ర చికిత్సలు చేసి పట్టించారు. పట్టణంలో అరికట్టిన విలీన గ్రామాల్లో ఎక్కువగా ఉన్నవి.

పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో...

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు, హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నవి. ఇక్కడ కుక్క కాటు, కోతికాటులకు వాక్సినేషన్‌లు అందుబాటులో ఉన్నవి.

గోవింద్ పెట్, దేగాం.. పీహెచ్సీల పరిధిలో..

గోవింద్ పెట్, ఏర్గట్ల, ముచ్కూర్ పీహెచ్సీలకు కేంద్ర ప్రభుత్వం నుండి వ్యాక్సిన్ పర్మిషన్‌లు రాకపోయినా గోవింద్‌పేట్‌కు దేగం నుండి, ఏర్గట్లకు కమ్మర్‌పల్లి నుండి, ముచ్కూర్‌కు భీంగల్ నుండి వ్యాక్సిన్లు సరఫరా చేసుకుంటున్నారు. గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు సబ్ సెంటర్లు ఐదు కాగా, మామిడిపల్లి, పెర్కిట్‌కు 2, చేపూర్, ఫతేపూర్, గోవింద్‌పేట్ ఉన్నాయి. వైద్య అధికారులు ఇద్దరు కాగా ఒకరు డిప్యూటేషన్ అని, స్టాఫ్ నర్సులు నలుగురు కాగా ఇద్దరు డిప్యూటేషన్ లో ఉన్నారని, ల్యాబ్ టెక్నీషియన్లు ఇద్దరు ఫార్మసిస్టులు ఇద్దరు ఉన్నారని, యూడిసీ పోస్టు ఖాళీగా ఉందని వైద్యధికారిని మానస నవ తెలంగాణకు తెలిపారు. దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అంకాపూర్, ఇస్సపల్లి, ఆలూరు, దేగం మంతిని, పిప్పిరి, మగ్గిడి, కోమన్ పల్లి గ్రామాలు ఉండగా వాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది కొరత లేదని వైద్యధికారి గంగ దినేష్ తెలిపారు.

పట్టణంలో గత కొన్ని నెలల నుండి నమోదైన కేసులు..

కుక్కల ను పట్టడం ఇతర ప్రాంతాలకు తరలించే కార్యక్రమం మున్సిపల్ అధికారులు చేపడుతున్న చర్యలు నీరుగారిపోతున్నాయి. పెంపుడు జంతువులకు సంబంధించిన కొన్ని స్వచ్ఛంద సంస్థలు వాటిని తరలింపును అడ్డుకోవడంతో ప్రజల ఇబ్బందులు తెలివడం లేదు. గత జూన్ నెల నుండి పట్టణ ప్రభుత్వాసుపత్రికి కుక్కకాట్లకు 203, కోతికాట్లకు148, జూలైలో 220, 128, ఆగస్టులో 186,118, సెప్టెంబర్ లో 177,110 కేసులు నమోదు అయినట్టు వైద్య అధికారి తెలిపారు. ప్రభుత్వం స్పందించి పిహెచ్సి లలో వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

3వ తర్ప పద్మశాలి సంఘం అధ్యక్షునిగా ఎనగందుల సుభాష్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని గాజుల్‌పేట్ రాంమందిర్ 13వ తర్ప పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎనగందుల సుభాష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎనగందుల సుభాష్, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల మోహన్, కోశాధికారిగా అచ్చుగట్ల నారాయణ ఉపాధ్యక్షులుగా శ్రీరాం బాలకృష్ణ, బాలె శ్రీనివాస్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శులుగా ఎనగందుల గంగాధర్, గోస్కె దత్త్రాది, పట్టణ ఈసీగా మార పండరి, కార్యవర్గ సభ్యులుగా గోస్కె తులసి, తుమ్మ సత్యనారాయణ, దేవసాని సుదర్శన్, ఎనగందుల గంగాధర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గోస్కె శంకర్ వ్యవహరించారు.

అవసరమైన పాల ఉత్పత్తులు అందుబాటులో ఉంచుతాం

- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెలల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

విజయ డెయిరీ ప్రభుత్వ సంస్థ అని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ వి అతిథి గృహంలో అర్బన్ హెటల్ యజమానులతో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. హెటల్ యాజమానులతో ఎమ్మెల్యే సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. విజయ డెయిరీ పాలను వాడాలని సూచించారు. విజయ డెయిరీ ప్రభుత్వం సంస్థ అని, రైతులను ప్రోత్సహించుటకు ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులకు మంచి పేరుగడించిందని తెలిపారు. హెటల్ యాజమాన్యాలకు అవసరమైన ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్, రాష్ట్ర కోపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశవ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నరాల రత్నాకర్, నరేష్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు

- మార్క్ ఫెడ్ చైర్మన్


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మారగంగారెడి

నవతెలంగాణ-ఆర్మూర్

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 71 వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి సెక్రెటేరియల్‌లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రైతన్నల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు.

రైలు కింద ప్రమాదవశాత్తు పడి మహిళ మృతి



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ ప్రమాదవశాత్తు రైలుకిందపడి మృతి చెందిందని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి రెడ్డి తెలిపారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం నిజామాబాద్ స్టేషన్ మేనేజర్ నవీన్ ఇచ్చిన సమాచారం ప్రకారం.. ఒక గుర్తు తెలియని 25-30 ఏండ్లుగల మహిళ రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు సిర్నాపల్లి ఉప్పల్ వాయి రైల్వే స్టేషన్ మధ్య కింద పడగ తలకు గాయమై అక్కడిక్కకడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి వద్ద గుర్తించేందుకు ఎటువంటి ఆధారాలు దొరకలేదు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూంకు తరలించారు. మహిళను గుర్తిస్తే నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ 8712658591 నెంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని తొర్లికొండ ఎక్స్‌రోడ్ 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. కోటగిరి మండలంలోని పోతంగల్ గ్రామానికి చెందిన సోలం గంగాధర్ (35) ఆరు నెలల క్రితం సీస కమ్మరి పని చేస్తూ కేశ్ పల్లి గ్రామంలో ఉంటున్నాడని తెలిపారు. జక్రాన్ పల్లి నుండి వేగంగా వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ఢీ కొట్టగా బైక్ పై ఉన్న గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

శ్రామికుల ఐక్యతను బలోపేతం చేద్దాం

- సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

శ్రామికుల ఐక్యతను బలోపేతం చేద్దామని, మతోన్మాద విద్వేశ శక్తుల నుండి తెలంగాణను రక్షించుకుందాం, మత సామరస్యాన్ని కాపాడుకుందాం అని ఈనెల 17న సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఐఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ పార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బి దేవారం, సబ్ డివిజన్ కార్యదర్శి బి.కిషన్, ముత్తెన్న మాట్లాడుతూ.. రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలు పెంచేందుకు బిజెపి, బీఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని అన్నారు. మెజారిటీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగ ఉపాధి సమస్యలతో ప్రజలు సతమవుతున్నారన్నారు. దీన్ని పక్కదారి పట్టించేందుకు మతపరమైన ఎజెండా ముందుకు తెస్తుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక 10 ఏండ్లలో ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛలో రోజురోజుకు పతనం అవుతుందని అన్నారు. పేదరికం, నిరుద్యోగం దారుణంగా తయారయిందని, రైతుల ఆత్మహత్యలు, దళితులపై ఆదివాసులపై మహిళలపై మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రల ద్వారా ప్రజల మధ్య చిచ్చులు పెడుతుంది. కావున ఇలాంటి బీజేపీ, ఆర్ఎస్ఎస్ మోసపూరిత మాటలు ఎవరు నమ్మద్దని అన్నారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో తెలంగాణలోని 10 కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తున్నారని, ఈ సెమినార్‌లో మేధావులు, విద్యార్థులు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు ఎం, నరేందర్, రాజన్న, అనిల్ కుమార్, నాయకులు తూర్పాటి శ్రీనివాస్, మనోజ్, బట్టు రవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

- ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి చిలివేరి సత్యనారాయణ


మాట్లాడుతున్న చిలివేరి సత్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని క్లబ్ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను శని, ఆదివారాల్లో నిర్వహించనున్నట్లు క్లబ్ కార్యదర్శి చిలివేరి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆఫీసర్స్ క్లబ్‌లో శుక్రవారం సంయుక్త కార్యదర్శి వెంకట్ రాములు, కోశాధికారి గంగాకిషన్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొననున్నారని, శనివారం నిర్వహించనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్, క్లబ్ అధ్యక్షుడు రాజీవ్ గాంధీ హనుమంతు హాజరవుతారని తెలిపారు. క్లబ్ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ అధ్యక్షత వహించనున్నారని, అతిథులుగా క్లబ్ ఉపాధ్యక్షులు నిజామాబాద్ ఇన్ చార్జి పోలీస్ కమిషనర్ సింధుశర్మ, అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొననున్నారని తెలిపారు. ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, అతిథులుగా ఇన్చార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొంటారని, తాహెర్ బిన్ హందాన్ అధ్యక్షత వహిస్తారన్నారు. దేశానికి స్వాతంత్ర్య రాకముందే నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఏర్పాటు చేశారని, దశాబ్దాల చరిత్ర ఉన్న క్లబ్ జిల్లా చరిత్రలో తనకంటూ ప్రత్యేకత కలిగి ఉందన్నారు. క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీయడం,రాష్ట్ర, జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే విదంగా క్రీడాకారులను తయారు చేయడమే బ్యాడ్మింటన్ టోర్నీ లక్ష్యమని సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో క్లబ్ సభ్యుడు బీడీ దాస్, కిరణ్ కుమార్ గౌడ్, డాకం సాయిలు, డాక్టర్ రాములు, అరవింద్, రచ్చ మురళి, ఆశ నారాయణ, వీరేందర్ పర్మర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి చికిత్సలు చేస్తున్నాం

- నవ్య ఈఎన్‌టి వైద్యులు సిహెచ్ సందీప్ రత్న సుకుమార్



నవతెలంగాణ-ఆర్మూర్

దూర ప్రాంతాలకు వెళ్లకుండా, అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నామని నవ్య ఈఎన్‌టి వైద్యులు సిహెచ్ సందీప్ రత్న సుకుమార్ శుక్రవారం నవతెలంగాణ కు తెలిపారు. నేటి ఉరుకుల పరుగుల జీవన విధానంలో పిల్లల నుండి వృద్ధుల వరకు ఆహార నియమాలు పాటిస్తూ సమయానికి పడుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఇతర పనులు చేసేవారు ఎవరైనా సరే మాస్కు పెట్టుకోవాలని, అందుబాటులో లేకుంటే కర్చీఫ్ అయిన ముక్కుకు పెట్టుకోవాలని, ముక్కు నుంచి గొంతు వరకు సమస్యలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, శ్వాస సరిగా లేకపోయినా ఆధునిక పరికరాలతో ఆపరేషన్లు తక్కువ ఖర్చుతో చేస్తామని తెలిపారు. ఈ చలికాలంలో చిన్న పిల్లలకు పుల్లటి వస్తువులు, ఎక్కువ వేడిగా ఉన్న వస్తువులు పెట్టవద్దని, గురక సమస్య ఉన్న ఈఎన్‌టి వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా 30 నుండి 40 సంవత్సరాల వయసు మధ్యలో లావుగా ఉండడంతో సమస్యలు తలెత్తుతాయని సిగరెట్, మందు, కూల్ డ్రింక్స్ తాగవద్దని, బరువు తగ్గేందుకు వ్యాయామం చేయాలని సూచించారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో 80 నుండి 90శాతం మెదడు ఎదుగుదల ఉంటుంది కాబట్టి ఆ సంవత్సరాల లోపు పిల్లలలో శ్వాస తీసుకోవడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఈ ఎన్ టి వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు. హైదరాబాద్ ఇతర దూర ప్రాంతాలకు వెళ్లకుండా తక్కువ ఖర్చుతో చెవి, ముక్కు, గొంతు సమస్యలతో బాధపడే వారికి సత్వర చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. ఈ నెంబర్లకు 8121211107, 8309777177 సంప్రదించవచ్చని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నగర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ఘటన మల్లారం గండిలో ప్రాంతంలో వ్యాన్లో వడ్ల లోడుతో వెళ్తున్న లారీ మల్లారం అటవీ ప్రాంతంలో బీడీల లోడుతో వస్తున్న ఓమినీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో క్యాబిన్లో ఇరుక్కుని వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, డ్రైవర్ మృతి చెందినట్లు వారు నిర్ధారించారు. స్థానికులు రోడ్డు ప్రమాదంపై రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ


సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలం లోని తడపాకల్, దోంచంద గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శుక్రవారం ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వే చేస్తున్న ఎన్యువ ఁరేటర్లు ఎలాంటి తప్పులు దొర్లకుండా కుటుంబాల వివరాలను నమోదు చేయాలని, సర్వేను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని కోరారు. తడపాకల్, దోంచంద పంచాయతీ కార్యదర్శులు రాకేష్, గణేష్, ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గురు సబ్ ఇంజినీర్లకు ఏఏఈలుగా బాధ్యతలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యుత్ శాఖలో ముగ్గురు సబ్ ఇంజినీర్లకు ఏఏఈలుగా బాధ్యతలు అప్పగిస్తూ టీఎస్ఎన్పీడీసీఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆర్మూర్ డివిజన్‌లోని బాల్కొండ సెక్షన్ లో సబ్ ఇంజినీర్ గా పని చేస్తున్న రమేశ్ ను మోర్తాడ్‌కు, పవర్ హౌస్ లో హెచ్ టీ మీటర్ విభాగంలో ఉన్న కిశోర్‌ను ఎడపల్లికి ఏఏఈ నియమించారు. కామారెడ్డి జిల్లాలోని రాజంపేట సెక్షన్‌లో ఉన్న సబ్ ఇంజినీర్‌ను బీబీపేటకు ఏఈగా పంపించారు. ఇటీవల జరిగిన బదిలీలలో కొందరు విధుల్లో చేరలేదు. ఇంకొందరు విధుల్లో చేరి సెలవులో వెళ్లిపోయారు. దీంతో రెగ్యులర్ ఏఈలు లేని సెక్షన్‌లో సర్దుబాటులో భాగంగా సబ్ ఇంజినీర్లకు అడ్ హక్ (తాత్కాలిక) పద్ధతిలో ఏఏఈ (అడిషనల్ అసిస్టెంట్ ఇంజినీర్)లుగా పోస్టింగ్ ఇచ్చారు.


బాపూజీ వచనాలయం భవన నిర్మాణం పనులు పరిశీలన


భవన నిర్మాణం పనులు పరిశీలిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బాపూజీ వాచనాలయం భవన నిర్మాణ పనులను మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. సుమారు ఏడు దశాబ్దాలుగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతీయువకులకు, నగర వాసులకు వాచనాలయం సేవలందాయని, నూతన భవన నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. తనవంతుగా నిర్మాణ పనుల కోసం రూ.10లక్షలు అందజేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బాపూజీ వాచనాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బాపూజీ వాచనాలయ కమిటీ చైర్మన్ భక్తవత్సలం (ఢిల్లీ), ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ, కోశాధికారి గంగాధర్ రావు కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, మీసాల సుధాకర్ రావు, బోగ అశోక్, మహిపాల్ రెడ్డి, లక్కంరెడ్డి, ప్రతాప్ రుద్ర, దిలీప్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి


మాట్లాడుతున్న జన్నారపు రాజేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. పిడిఎస్‌యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభను నిజామాబాద్ నగరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం శాస్త్రీయ విద్యావిధానం కోసం దోపిడీ లేని సమాజం కోసం, విద్యారంగ సమస్యలపై పోరాడుతూ అనేకమంది విద్యార్థి రత్నాలు అమరవీరులయ్యారని అన్నారు. పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం అంటేనే త్యాగాల చరిత్ర అని, వారి పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని, ప్రతి విద్యార్థి ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని, నిజామాబాద్ నగరంలో ఇంజనీరింగ్ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం నిర్మించాలని అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి డిఎస్‌యూ నాయకులు భారత్, నితిన్, జై, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు


అన్నదానం ప్రారంభిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బ్రహ్మాజీవాడి గ్రామ శివారులో గల భీమేశ్వర ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. కార్తీక పౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకొని 33వ సిద్దేశ్వర స్వామి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఈ ప్రాంత ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డితో పాటు, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్‌రావు సైతం ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, లక్ష్మణాచారి, శివాజీ, రామచంద్రం, సాయవ్వ, బలంభాయ్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయాన్ని శుక్రవారం సందర్శించి పూజలు నిర్వహించారు. కార్తీకాపౌర్ణమి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి హారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం దేవాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ పద్మ ఉన్నారు.

సర్వేలో తప్పుల్లేకుండా చూడాలి

- ఎన్యుమరేటర్లకు సూచించిన అధికారులు
- పలు గ్రామాల్లో సర్వే పరిశీలన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్/తాడ్వాయి/లింగంపేట్

గ్రామాలలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు లేకుండా చూడాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి అన్నారు. శుక్రవారం మండలంలోని పోచారం మాల్‌తుమ్మెద గ్రామాలలో సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో తప్పులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. సర్వేకు కుటుంబ సభ్యులు సహకరించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

తాడ్వాయి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ పరిశీలించారు. చందాపూర్, తాడ్వాయి, సంగోజువాడి గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను శుక్రవారం పరిశీలించారు. కుటుంబ సభ్యులు వివరాలు పూర్తిగా తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఎన్యుమరెటర్లను ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు బాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వే సక్రమంగా చేపట్టాలి..

లింగంపేట్ : సమగ్ర కులగణన సర్వేను సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో నరేష్ సర్వే చేస్తున్న సిబ్బందికి, ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని మేంగారం, కోర్పోల్ గ్రామాల్లో చేపడుతున్న సామాజిక ఆర్థిక సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు, ఆర్థిక పరిస్థితులు, విద్యతో పాటు 56 అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సర్వేలో నమోదు చేయాలన్నారు. కుటుంబ సభ్యులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావొద్దన్నారు. కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలనే సేకరించాలని సూచించారు. కుటుంబ యజమాని ఇంటికి తాళం వేసిన ఉంటే తదుపరి చుట్టుపక్కల వారికి సమాచారం అందించి తాళం వేసిన ఇంటి సర్వేను సైతం చేయాలన్నారు. సర్వేలో తప్పులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ మలహరి, సర్వే సిబ్బంది తదితరులున్నారు.


నాగిరెడ్డిపేట్: సర్వే పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రభాకర్ చారి


లింగంపేటలో...


తాడ్వాయిలో..

శబరిమాత ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు


మొక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు శుక్రవారం మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతోనే ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెంకట్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శివాజీ, లక్ష్మణచారి, మెట్టు రామచంద్రం, బలవంతరావు, రాజేశ్వరరావు, సాయవ్వ, బలంభాయ్, షౌకత్ అలీ, ఆయాగ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్వాయి గురుకుల విద్యార్థుల ప్రతిభ


ఎంపికైన గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ జోనల్ స్థాయి క్రీడల పోటీలను సోమవారం నుంచి గురువారం వరకు నిర్మల్ జిల్లా ముథోల్‌లో జోన్-2 పోటీలలో మండలంలోని ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులు ప్రతిభను చూపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 17 బ్యాడ్మింటన్ ద్వితీయ స్థానం, అండర్ 19 బ్యాడ్మింటన్‌లో ద్వితీయ స్థానం, అండర్ 17 ఫుట్‌బాల్‌లో ప్రథమ స్థానం, అండర్ 17 ఖోఖోలో ద్వితీయ స్థానాన్ని, వివిధ క్రీడల్లో విద్యార్థులు బంగారు, వెండి, రజత పథకాలను సాధించారు. ప్రతిభను చూపిన విద్యార్థులను ఉపాధ్యాయ, అధ్యాపక బృందం అభినందించింది.

నిజామాబాద్ ఆర్డీవోకు సన్మానం


ఆర్డీవోని సన్మానిస్తున్న అయోధ్య మహారాజ్ సీతారాం త్యాగి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం వద్ద నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర దంపతులను అయోధ్య మహారాజ్ సీతారాం త్యాగి శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పుణ్య స్నానానికి విచ్చేసిన ఆర్డీవో సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమానికి రాగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు రాఘవేంద్ర, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కల్లాలు లేక రోడ్డుపైనే ధాన్యం

నవతెలంగాణ-రామారెడ్డి

రైతుల కోసం ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ ఫలాలు ఏ మేరకు అందుతున్నాయో గానీ, పంట పండించి, ఆరబెట్టి విక్రయించుకుందామంటే కల్లాలు లేక రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబెడుతున్నారు రైతులు. గతంలో కల్లాల నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధుల కింద కల్లాలను మంజూరు చేసినా.. కొందరు రైతులు నిర్మించుకున్నారు. నిధులు మంజూరులో జాప్యంతో రైతుల ముందుకు రాకపోవడంతో కల్లాల నిర్మాణం అనుకున్న లక్ష్యానికి చేరుకోలేదు. దీంతో చాలామంది రైతులు తమ పంటను రోడ్డుపై ఆరబెట్టడంతో వాహనదారులకు ప్రమాదాలు పొంచిఉన్నాయి. గతంలో ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు కల్లాలను ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.


రోడ్డుపైనే ధాన్యం బస్తాల తూకం

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత


స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కాంగ్రెస్ యువజన మండలాధ్యక్షులు కార్తీక్ యాదవ్ జన్మదిన వేడుకలను కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో దూపల్లి తాజా మాజీ సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు లచ్చేవార్ నితీన్, ఎమ్మెల్ రాజు, గైని కిరణ్, మాజీ సర్పంచ్ బాబన్న, సరిదాస్, రాకేష్, గైని సాయిలు, బుడ్డు, సంజీవ్, శంషుద్దీన్, సిద్ధసాయిలు, శ్రీనివాస్‌గౌడ్, ఎల్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

నవతెలంగాణ-ఎడపల్లి

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జానకంపేట్ ఉన్నత పాఠశాలలో భారత తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. చాచా నెహ్రూను నేటి బాలబాలికలు ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో ముందుకు నడవాలన్నారు. జాతీయ నాయకులను బాలబాలికలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన గుర్తు చేశారు. భారత తొలి ప్రధానమంత్రిగా పనిచేసిన జవహార్‌లాల్ నెహ్రూ జయంతి ఉత్సవాలు ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో పాటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాలబాలికల తదితరులున్నారు.


మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి

ఉర్దూఘర్ నూతన అధ్యక్షులుగా లియాఖత్ హుస్సేన్


నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్ అధ్యక్షులుగా లియాఖత్ హుస్సేన్‌ను నియమిస్తూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆయనకు శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. కమిటీ కార్యదర్శిగా ఖుర్షీద్ హుస్సేన్‌ను నియమించారు. ఉపాధ్యక్షుడిగా షేక్ వాజీద్, సభ్యులుగా అజీజ్ హుస్సేన్, నసీర్ ఆలీ, సిరాజుద్దీన్, సహారాబేగంను నియమిస్తూ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ కన్వీనర్‌గా బోధన్ తహసీల్దార్ వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మున్సిపల్ చైర్మెన్ పద్మా శరత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్ తదితరులున్నారు.

మద్యం సేవించి కిందపడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మద్నూర్

మద్యం సేవించిన వ్యక్తి పడిపోయిన చోటే మృతిచెందాడు. ఈ ఘటన మండల కేంద్రం లోని లక్ష్మమ్మగుడి సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై విజయ్ కొండ తెలిపిన వివరాల ప్రకారం.. బోయరాజు (45) అనే వ్యక్తి మద్యం తాగి పడిపోయి లక్ష్మమ్మ ఆలయ సమీపంలో అక్కడే నిద్రించి చనిపోయాడు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కాలకృత్యాలకు వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మద్నూర్

కాలకృత్యాలకు వెళ్లిన వ్యక్తి వాగులో నీట మునిగి మృతిచెందాడు. ఈ ఘటన డోంగ్లి మండలం పెద్దటాక్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై విజయ్ కొండ తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన గాయక్వాడ్ సురేష్ (36) మహారాష్ట్రలోని సాంగ్వి అత్తగారింటికి వెళ్తున్నట్లు కుటుంబీకులకు చెప్పి వాగు దాటే క్రమంలో వాగులో నీటమునిగి చనిపోయాడు. మృతుని భార్య గాయక్వాడ్ లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధాశ్రమానికి రూ.16,680 విరాళం అందజేత



నిత్యావసర సరుకులను అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి

మండల పరిధిలో గల జోనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాన్ని నిర్మించగా.. వృద్ధాశ్రమంలో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు సదుపాయాలను ఏర్పాటు చేశారు. అయితే మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి వీర రాజు శేషారత్నం మెమోరియల్ (లయన్స్ హెూమ్ ఆఫ్ ది ఏజ్) వృద్ధాశ్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ అధ్యక్షులు తన్నీరు సుబ్బారావు రూ.16,680 విలువగల నిత్యావసర సరుకులను దాతగా ముందుకు వచ్చి అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు తన్నీరు సుబ్బారావు (ఎంజేఫ్), జోనల్ చైర్మన్ కొత్తపల్లి నవిత, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మి, వృద్ధాశ్రమం పర్యవేక్షకులు సత్యనారాయణ, వృద్ధాశ్రమ సిబ్బంది రేఖ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఘన్‌పూర్‌కు మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం రాక



నవతెలంగాణ-వర్ని(చందూర్)

చందూర్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మత్స్య కుల సంఘ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు మండల అధ్యక్షులు మూడ్ అంబర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయనతో పాటు రాష్ట్ర డైరెక్టర్ ఫిషరీస్ శంకర్ రాథోడ్, జిల్లా మత్యశాఖ అధికారి ఆంజనేయ స్వామి విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

వైభవంగా కార్తీక పూజలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

రెంజల్ : మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం ఐదు గంటల నుంచి భక్తులు రావడంతో గోదావరి ప్రధాన ఘాట్‌ల వద్ద పుణ్య స్నానాలను ఆచరించారు. అనంతరం పుష్కర దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అయోధ్య మహారాజ్ సీతారాం త్యాగి మహారాజ్ గోదావరి వద్ద హారతి ఇచ్చారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

అన్నదానం..

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని అత్యధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు స్థానిక యువత, దూపల్లి మాజీ ఎంపీటీసీ లింగం యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో యువకులు సంజయ్, సురేష్, సతీష్, రమేష్, దీపక్, బుజ్జి సెట్, జలయ తదితరులు పాల్గొన్నారు.


రెంజల్ : గోదావరి ప్రధాన ఘాట్ వద్ద పూజలు

ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు..

మద్నూర్ : మూడు రాష్ట్రాలైన ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల భక్తుల్లో ప్రఖ్యాతగాంచిన మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నాడు కార్తీక మాస పౌర్ణిమ ప్రత్యేక పూజల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రామ్ పటేల్ హనుమాన్లు స్వామి అమూల్ సచిన్ సంతోష్ ఇతర నాయకులు పాల్గొన్నారు ముఖ్య నాయకులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ అధికారి వేణు ప్రత్యేకంగా సన్మానించారు.

రామారెడ్డి : మండలంలోని ప్రధాన ఆలయాలైన శ్రీ కాలభైరవ స్వామి, శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో కార్తీక దీపాలను మహిళలు భక్తిశ్రద్ధలతో వెలిగించారు.

ఎడపల్లి : మండలంలోని పలు గ్రామాలలో కార్తీక పౌర్ణమి వేడుకలను, మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తులసి పూజలు చేస్తూ దీపారాధన నిర్వహించారు.


ఎడపల్లిలో..


రామారెడ్డిలో..


మద్నూర్‌లో..

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామానికి చెందిన గ్రామస్తులు కంటి వైద్య పరీక్షలలో పాల్గొన్నారు. కంటి వైద్య నిపుణులు 60 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఇందులో 18 మందికి మోతిబిందు ఉన్నట్లు కంటి వైద్య నిపుణులు నిర్ధారించారు. వారంలోగా బోధన్ పట్టణంలోని కంటి ఆస్పత్రిలో ఉచితంగా కంటి పరీక్షలను చేసుకోవచ్చునని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ, రీజినల్ చైర్మన్ గంగారెడ్డి, క్లబ్ ప్రతినిధులు కదం ప్రకాష్ రావు, మనోజ్ కుమార్, మెర్సీ, బంజే శంకర్‌తో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ మాజీ అధ్యక్షులు, స్థానిక ఎడపల్లి మండల కేంద్రంలో గల శ్రీ వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్, నాళ్రా కాశీనాథ్ గుప్తా, క్లబ్ ప్రతినిధులు మనోజ్ కుమార్ మిర్చి, కదం ప్రకాష్ రావు, బంద్ శంకర్, లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి బోధన్, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురునానక్ జయంతి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని గురుద్వార్‌లో సిక్కు మత స్థాపకులు, సిక్కుల గురువు అయిన గురునానక్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్తీకపౌర్ణమి రోజున గురునానక్ జన్మదినం కావడంతో ఈ సందర్భంగా గురుద్వారలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దర్శన్ సింగ్, సులిందర్‌సింగ్, విజయ్ సింగ్, గోవింద్ సింగ్, సంజయ్ సింగ్, పురన్సింగ్, అజిత్ సింగ్, గుర్నమ్ సింగ్, సునీల్ సింగ్ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం, అన్నదానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి గ్రామం లోని దేవుని తోట్ల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్‌లో గ్రామ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రథోత్సవం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక పున్నమి రోజున గ్రామ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి రచోత్స కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్టం నలుమూలల నుండి మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు,



సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డును అందుకున్న ప్రేమ్ లాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరానికి చెందిన ప్రముఖ రచయిత, కవి ప్రేమ్ లాల్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డును అందుకున్నట్లు ఆయన శుక్రవారం తెలిపారు. గత నెల 21న ప్రేమ్ లాల్ కు విజయవాడలో గల ప్రముఖ సంస్థ ద్వారా అవార్డును ప్రకటించారు. కానీ కొన్ని కారణాల వల్ల ప్రేమ్ లాల్ ఆ కార్యక్రమానికి హాజరు కాలేదు. సంస్థ వారు తన సేవలను గుర్తించి పోస్టులో అవార్డును పంపారని తెలిపారు. ఇలా తనకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.



ఫ్రెండ్లీ కబడ్డీ పోటీలు

- ఘనంగా భీమన్న ఉత్సవాలు



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామంలో ఆదివాసి నాయకపోడ్ ఆరాధ్య దైవం భీమన్న కళ్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో16 వ వార్షికోత్సవం సందర్భంగా మేడిపల్లి గంగాధర్ జ్ఞాపకార్థం ఫ్రెండ్లీ కబడ్డీ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. మేడిపల్లి గౌతమ్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు గాండ్ల రాంచందర్, జిల్లా సబ్ జైలర్ ఆనంద్, మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్,చేపూర్ మాజీ సర్పంచ్ పొద్దుటూరి సత్యనారాయణ, నాయకపోడ్ చేపూర్ సంఘం అధ్యక్షులు మేడిపల్లి గిరీష్, రాటం భూమన్న, కుల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర బేస్ బాల్ పోటీలకు ఎంపికైన తొర్లికొండ విద్యార్థులను

- అభినందించిన హెచ్ఎం



బేస్‌బాల్ పోటీలకుఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్ఎం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈనెల 14న ఆర్మూర్, సుద్దపల్లిలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-17 బేస్ బాల్ ఎంపిక పోటీలలో జక్రాన్‌పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలుర విభాగంలో జక్కుల శ్రీహరి, సంకేపల్లి శశి కుమార్, బాలికల విభాగంలో ర్యపాన్ గంగోత్రి, గేడం సరిత పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. ఈనెల 16 నుండి 18 వరకు ఎన్టీఆర్ స్టేడియం నిర్మల్ జిల్లాలో జరిగే 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా బేస్ బాల్ జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయులు సాయిలు పాల్గొన్నారు.

అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలి

- లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం
- అర్ధరాత్రి ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే



ఆస్పత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

అధికారులు సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హెచ్చరించారు. పట్టణ టీఎస్ఆర్‌టిసి బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రులను గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాత్రి వేళల్లో ఏయే మార్గాలలో బస్సులు నడుపుతున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రాత్రివేళలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా.. లేదా.. అని ఆరా తీశారు. ఆస్పత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు, నాయకులు ఉన్నారు.

వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు

జిల్లా ప్రభుత్వఆస్పత్రి.కి తరలింపు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ఏఆర్పి గ్రామంలో ని ఓకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని కుటుంబీకులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డుపై వెళ్తుండగా కుక్కలు సంచారిస్తూ దాడి చేస్తున్నాయని గ్రామంస్తులం ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. కుక్కల దాడి నుండి కాపాడాలని గ్రామ పంచాయతీ అధికారులతో పాటు మనో త్సవ అధికారులని ఈ గ్రామ స్తులు కోరుతున్నారు.





కుక్కల దాడిలో గాయపడ్డ బాధితులు

ఘనంగా లింబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం

హాజరైన పూజలు చేసిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-భీంగల్‌రూరల్/ఆర్మూర్

లింబాద్రి గుట్ట (నింబాచాల లక్ష్మీ నరసింహ స్వామి) జాతర రథోత్సవం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషాలతో జీవించాలని ఆ దేవుణ్ణి ప్రార్థించానని తెలిపారు. ఒకప్పుడు భక్తుడిగా గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా,మంత్రిగా లింబాద్రి గుట్ట జాతరకు వస్తున్నాను. గతంలో ఎప్పుడు ట్రాఫిక్ జామ్ కాలేదని, ఈ సారి పోలీసు అధికారులు ట్రాఫిక్ నియంత్రించడంలో విఫలం చెందారని తెలిపారు. ఒక మూడు కిలోమీటర్ల దూరంలోనే ట్రాఫిక్ జామ్ అయ్యేటట్టు చేశారన్నారు.దాదాపు 2 కి.మీ నడుచుకుంటూ ఎమ్మెల్యే కొండపైకి చేరుకున్నారు. నడుచుకుంటూ నేను కొండపైకి చేరుకోవడం లేట్ అయితే స్వామి వారి దర్శనం కాకూడదు అన్న కుట్ర ఇందులో స్పష్టంగా కనబడుతుందని అన్నారు. లింబాద్రి గుట్టను కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసాను. అభివృద్ధి చేసిన నాకే దర్శనం కాకూడదని కుట్ర చేశారని చెప్పుకొచ్చారు. ఒక ఎమ్మెల్యే ఇలా దర్శనానికి వస్తుంటే ట్రాఫిక్ జామ్ ఎలా అవుతుంది. కుట్రపూరితంగా ట్రాఫిక్ జామ్ చేయడం బాధాకరం అన్నారు. భీంగల్ నుండి వచ్చే రోడ్ ఒకప్పుడు సింగిల్ రోడ్ ఉండే..నేను డబుల్ రోడ్‌గా మార్చాను.. అలాగే గుట్ట పైకి వెళ్లే రహదారి 4 లైన్లుగా మార్చాను.. ఈ రోడ్ లపై ట్రాఫిక్ జామ్ కావడం హాస్యాస్పదం అని అన్నారు.. ఎవరి పైశాచిక ఆనందం కోసమో పోలీసులు పని చేస్తున్నారని



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులైన పోలీసుల పై విచారణకు ఆదేశించాలని జిల్లా సీపీని కోరారు. రాతపూర్వకంగా కూడా జిల్లా సిపికి, డిజిపికి, కలెక్టర్‌కు కంప్లైంట్ చేస్తానని తెలిపారు.

లింబాద్రి గుట్టను సందర్శించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శుక్రవారం లింబాద్రి గుట్టపై జరిగిన రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితులు



రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే రథాన్ని లాగి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఏడాది వేల సంఖ్యలో జనం జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా తండోపతండాలుగా లింబాద్రిగుట్టకు రావడం ఆనవయితిగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లె గంగారెడ్డి, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

40 రోజుల వ్యవధిలో తల్లీతండ్రి మృతి

- అనాథలైన ముగ్గురు పిల్లలు
- ప్రభుత్వం ఆపన్నహస్తం అందించాలని కోరుతున్న స్థానికులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

అసలే రెక్కాడితే గాని డొక్కాడని పేదలు. ఉన్న ఊరిలో ఉపాధి లేక తండ్రి గల్ఫ్‌బాట పట్టారు. అప్పటి వరకు ఉన్న అప్పులు తీర్చుతూ వస్తున్నారు. ఈ క్రమంలో ఆయన భార్య అనారోగ్యానికి గురికావడంతో చూసేందుకు ఎమర్జెన్సీ సెలవుల మీద సెప్టెంబర్ 25న వచ్చి తాను ఆకస్మాత్తుగా అనారోగ్యానికి గురై అక్టోబర్ 5వ తేదీన మృతిచెందాడు. ఆయన చనిపోయి 40 రోజులు గడవకముందే ఆయన భార్య చనిపోవడంతో వార ముగ్గురు పిల్లలు అనాథలైయ్యారు. కాగా ప్రభుత్వం ఆపన్నహస్తం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషాదకర ఘటన భీంగల్‌లో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. భీంగల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ వసుద్దీన్ (53) బతుకు తెరువు కోసం కువైట్ వెళ్ళాడు. ఆయన భార్య అస్మానాజ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉందని తెలిసి 25-9-2024



వసుద్దీన్



అస్మనాజ్ (ఫైల్)

ఎమర్జెన్సీ సెలవుపై వచ్చాడు. భార్య ట్రీట్మెంట్ కోసం ఆస్పత్రి చుట్టూ తిరిగాడు. 05-10-2024 అకస్మాత్తుగా అనారోగ్యం పాలై చికిత్స పొందుతూ మహమ్మద్ వసుద్దిన్ మృతి చెందాడు.

అప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన భార్య అస్మనాజ్.. 40 రోజుల వ్యవధిలోనే అనారోగ్యంతో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందింది. నెలపదిరోజుల వ్యవధిలోనే తల్లీతండ్రి మృతి చెందడంతో వారి ముగ్గురు పిల్లలు మహమ్మద్ జాకుద్దీన్ (8వతరగతి), జబీయుద్దీన్ (6వతరగతి), రాయానుద్దీన్ (4వ తరగతి) అనాథలైయ్యారు. ఉండడానికి ఇల్లు కూడా లేదు.



తల్లితండ్రిని కోల్పోయి అనాథలైన ముగ్గురు పిల్లలు

బతుకు తెరువు కోసం గల్ఫ్ వెళ్లినా లాభం లేకుండా వారి జీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ముందుకు వచ్చి వారి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి వారి పిల్లల్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వం వారిపై దయ చూపి సొంతిళ్ల మంజూరు చేసి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చిన్నారులకు ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. 40 రోజుల వ్యవధిలోనే ఇద్దరు మృతిచెందడంతో స్థానికంగా విషాదం నెలకొంది.

ఉప్లూర్‌లో అన్న వితరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్‌లో శ్రీ షిరిడి సాయి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగట్ట అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు యోగేశ్వర్, బాబా ఆలయ పూజారి హన్మాండ్లు ఆధ్వర్యంలో మంత్రోచ్చరణాల మధ్య సాయిబాబా విగ్రహానికి విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బాబా ఉత్సవమూర్తికి మహాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తుల సమక్షంలో పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వార్షికోత్సవ హోమం, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించి, ఆలయం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బద్దం గంగారెడ్డి, యెనుగందుల శశిధర్, పోలేపల్లి లచ్చయ్య, నందగిరి దయానంద్, ఉట్నూరి రవి గౌడ్, పసుపుల రాజేందర్, పోతు మురళి, పెంబర్తి నరేష్ కుమార్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న గ్రామస్తులు

నూతన అటవీ చట్టం రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వస్తున్న అటవీ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీర్సాముండా 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, అడవిలో ఆదివాసులకు హక్కులు కల్పించాలని, స్వాతంత్రం కల్పించాలని పోరాటం నిర్వహించిన మహనీయుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఆయన పోరాటాల ఫలితంగానే నేడు ఆదివాసులకు అడవిపైన అనేక హక్కులు వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం బీర్సా ముండా ఆశయానికి వ్యతిరేకంగా షెడ్యూల్ ప్రాంతాలను ఎత్తివేస్తూ అడవులను కార్పోరేట్లకి అప్పజెప్తూ గిరిజన హక్కులను కాలరాస్తుందన్నారు. నూతన అటవి చట్టాన్ని తీసుకువచ్చి దానికి అనుగుణంగా ఝూర్ఖండ్ ప్రాంతంలోని అనేక అడవులను జిందాల్ కంపెనీకి అప్పజెప్పి గిరిజనులను నిర్వాసితులను చేస్తుందన్నారు. మధ్యప్రదేశ్ లో 5000 ఏకరాల అడవిని ఆదాని కంపెనీకి ఇచ్చిందన్నారు. ఇది పూర్తిగా షెడ్యూల్ ప్రాంతాల హక్కులను, పెసా, గ్రామ సభలను నిర్వీర్యం చేయడమే అవుతుందన్నారు. జన్ జాతి గౌరవ దివస్ పేరుతో ఆదివాసీల పట్ల ముసలి కన్నీరు కారుస్తూ పూర్తిగా ఆదివాసి వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు. నూతన అడవి చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొరెంగ మాల్‌శ్రీ, నేర్పల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, దిగడ బక్కన్న, నైతం రాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జే రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గేడం టీకానంద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశాన రాజన్న పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా ఉండేది క్రీడా ప్రాంగణమే

నవతెలంగాణ-లక్షెట్టిపేట

కుల మతాలకు అతీతంగా ఉండేది ఒక క్రీడా ప్రాంగణమేనని, మైదానంలో అన్ని మరిచి గెలుపుకు పోరాడుతారని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ రామ కల్యాణి అన్నారు. శుక్రవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాల గ్రౌండ్‌లో జూనియర్ బాలికల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. మరు భూమిని కూడా నేడు కుల మత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్న తరుణంలో క్రీడాప్రాంగణాలు మాత్రమే ఒక్కటిగా ఉన్నాయన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కనపర్తి రమేష్ మాట్లాడుతూ ప్రాబబుల్స్‌లో 20 మంది క్రీడాకారులను ఎంపిక చేసి 19 నుంచి 28 వరకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును 28న ప్రకటిస్తామని తెలిపారు. 29 నుంచి డిసెంబర్ 1 వరకు నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం కల్లడి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో పీఈటీలు, కోచ్ అరవింద్, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్, కార్తీక్ పాల్గొన్నారు.

గ్రూప్-4కు ఎంపికైన మండల వాసులు

నవతెలంగాణ-జన్నారం

గురువారం సాయంత్రం విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో మండలానికి చెందిన 7గురు ఉద్యోగాలు సాధించారు. మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన ఎలగందుల మధుకర్, పొనకల్ గ్రామానికి చెందిన నగూరు అనిల్ కుమార్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కూకటికారి దుర్గాప్రసాద్, హాస్టల్ తండా కు చెందిన లకావత్ రాజు, దేవునిగూడ గ్రామనికి చెందిన సింగిరెడ్డి రణదీప్‌రెడ్డిలు మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన జాడీ రాజా తిరుపతి, గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

గడుగు గంగాధర్, కేశ వేణుకు సన్మానం



కేశవేణును సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించబడిన రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్‌ను, నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణును ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవరెడ్డి మాట్లాడుతూ... రైతాంగ సమస్యలు తెలుసుకుని వారికి అన్ని విధాలుగా సహకరిస్తానని గడుగు గంగాధర్ అన్నారని తెలిపారు. అలాగే నుడాకు వచ్చే నిధులను, కొద్ది మొత్తంలో జిల్లాలోని అవసరమైన గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా కృషిచేస్తానని కేశ వేణు అన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం లింగారెడ్డి,కొక్కెర గంగాధర్, దేశబోయిన చిన్న సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

వేగంగా సమగ్ర సర్వే

నవతెలంగాణ ఎల్లారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సమగ్ర సర్వేలో భాగంగా శుక్రవారం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఎన్యుమరేటర్లు ప్రజల సందేహాలకు సమాధానం ఇస్తూ సర్వే నిర్వహించారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించడానికి తగిన విధంగా అవగాహన కల్పిస్తున్నారని స్థానికులు తెలిపారు. కుటుంబంలోని ప్రతి వ్యక్తి వివరాలను సేకరించి సర్వే నిర్వహిస్తున్నామని, సమగ్ర సర్వేకు స్థానికులు సహకరించడంతో వేగవంతంగా సర్వే కొనసాగుతుందని ఎన్యుమరేటర్లు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

నవతెలంగాణ-సిరికొండ

అక్రమంగా తరలిస్తున్న కలపను పట్టుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఆదిలాబాద్ టాస్క్‌ఫోర్స్ అటవీ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ముందస్తు సమాచారంతో సిరికొండ మండల కేంద్రం నుంచి తాంసి మండలం గొట్కూరికి ఆటో నెంబర్ ఏపీ01 టీప 0120లో కలపను తరలిస్తున్నారనే సమాచారంతో గస్తీ నిర్వహించగా గౌరాపూర్ గ్రామ సమీపంలో ఆరు కలప దుంగలను తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. పట్టుకున్న కలప విలువ రూ.60వేల వరకు ఉంటుందని తెలిపారు. అక్రమంగా కలపను తరలిస్తున్న నలుగురి నిందితులపై కేసులను నమోదు చేసినట్టు టాస్క్‌ఫోర్స్ అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అక్రమంగా కలప స్మగ్లింగ్‌కి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ రేంజ్ అధికారి కవిత, బీట్ అధికారులు సజన్‌లాల్, శ్యామ్‌సుందర్, డ్రైవర్ సాయి పాల్గొన్నారు.

రైల్వే బోర్డు సభ్యుడికి క్రీడా సంఘాల సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైల్వే బోర్డు సభ్యులుగా నియమితులైన కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఉష్కం రఘుపతిని జిల్లా క్రీడా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా క్రీడా మండలి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా క్రీడా సంఘాల ప్రతినిధులు కే పార్థసారథి, జబాడే రాష్ట్రపాల్ మాట్లాడుతూ ఉష్కం రఘుపతికి పదవి రావడం క్రీడా సంఘాలకు దక్కిన గౌరవంగా క్రీడాకారులకు ఈరోజు సుదినమని ఆదిలాబాద్ ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు రైల్వే శాఖ తరపున 75శాతం రాయితీ కల్పిస్తారని, అయితే ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి ఈ పాసులను పొందాల్సి ఉండటంతో చాలా ఇబ్బందులకు క్రీడాకారులు గురవుతున్నారని అన్నారు. అలాకాకుండా నాందేడ్ నుంచి ఈ రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని అందుకు రఘుపతి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉష్కం రఘుపతి మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ముఖ్యంగా కబడ్డీ క్రీడాకారులకు చేయూతనిస్తానని పేర్కొన్నారు. క్రీడాకారుల రైల్వే రిజర్వేషన్ గురించి ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. తనను సన్మానించిన క్రీడా సంఘాల ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు దయానంద్‌రెడ్డి, రాజేష్, కాంతారావు, నాందేవ్, విఠల్‌రెడ్డి, రాము, జక్కుల శ్రీనివాస్, సాయికుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | నవంబర్ 16, 2024 | www.navatelangana.com

మత్తు పదార్థాల పట్టివేత

- నిందితుల రిమాండ్

నవతెలంగాణ-దోమకొండ



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

మండలంలోని అంచనూరు గ్రామంలో కల్లు డిపోపై సీఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం దాడి చేసి నిషేధిత అల్ప జోలంను పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో కల్తీ కల్లు తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు కల్లు డిపోపై దాడి చేసి 50 గ్రాముల అల్ప జోలంతో పాటు 100 గ్రాముల ఇతర మత్తు రసాయన పదార్థాలను స్వాధీనం చేసుకొని కల్లు డిపో నిర్వాహకులు అయినా సిద్దగౌడ్, నరగౌడ్, బాబాగౌడ్, రాజగౌడ్‌లతో పాటు వీరికి అల్పజోలం సరఫరా చేస్తున్నా వెంకటరమణగౌడ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని, ఓ కారు, సెల్ ఫోన్‌లను సీజ్ చేసినట్టు సీఐ సంపత్, ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

ఆవును హతమార్చిన దుండగులు

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

నవతెలంగాణ-లింగంపేట్


డాగ్‌స్క్వాడ్‌తో పరిశీలన

మండలంలోని పోల్కంపేట గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన చాకలి కాంతం ఆవును గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో దారుణంగా హత్య చేశారు. ఎల్లారెడ్డి డీఎస్పి శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనా స్థలానికి డాగ్‌స్క్వాడ్‌తో, క్లూస్ టీంతో చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుడు చాకలి కాంతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పశువైద్యాధికారిణికి ఆవుకు పోస్టుమార్టం నిర్వహించారు.

పట్టుబట్టారు.. కొలువుకొట్టారు..



ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న సంకల్పంతో పట్టుబట్టి ఇష్టంతో చదివి కొలువుకొట్టారు కొందరు యువతీయువకులు. ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ ఉండబోదని నిరూపించారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన గ్రూప్-4 ఫలితాల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన 545 మంది యువతీయువకులు ఉద్యోగాలు సాధించారు. వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా నియామకమయ్యారు. మొదటి ప్రయత్నంలోనే కొందరు విజయం సాధించి ఆదర్శంగా నిలిచారు.

నవతెలంగాణ-విలేకరుల బృందం

గ్రూప్-4లో ఉద్యోగం సాధించిన పలువురు.. వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా జాబ్

మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగం

నవతెలంగాణ-నిజామాబాద్



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రీతమ్‌బాబు అనే యువకుడు మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-4లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. డైరెక్టర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రెవెన్‌టివ్ మెడిసిన్‌లో జూనియన్ అసిస్టెంట్‌గా ఉద్యోగం వచ్చింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇంట్లోనే ఉంటూ జాబ్ సాధించాలనే పట్టుదలతో చదివాడు. తండ్రి రమేష్‌బాబు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, తల్లి అనిత తమ కుమారుడు మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

జూనియర్ అసిస్టెంట్‌గా సుస్మిత

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన భీమన్నగారి సుస్మిత జూనియర్ అసిస్టెంట్ మహిళా విభాగంలో ఉద్యోగానికి ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. భీమన్నగారి సంజీవరెడ్డి, స్వప్న దంపతుల కూతురు గత ఆరు నెలల నుంచి శిక్షణ పొంది గ్రూప్ 4ఉద్యోగం పరీక్ష రాసింది. ప్రభుత్వ విడుదల చేసిన గ్రూప్ 4 ఫలితాల్లో తమ కూతురు ఎంపిక కావడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు. గ్రూప్4 ఉద్యోగానికి ఎంపికైన ఆమెను గ్రామస్తులు అభినందించారు.

పేద కుటుంబంలో పుట్టి..

నవతెలంగాణ-వర్ని



చందూర్ మండలంలోని ఘన్‌పూర్ (భారత్ పారం) తాండాకు చెందిన నిరుపేద రైతు ధరవత్ కమల, రాములు దంపతుల కుమారుడు నిఖిల్ కుమార్ గ్రూప్4లో ఉద్యోగం సాధించాడు. దీంతో కమర్షియల్ ట్యాక్స్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొందాడు. తన ఇద్దరు అక్కలను ఆదర్శంగా తీసుకుని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రభుత్వం ఉద్యోగం సాధించానని నిఖిల్‌కుమార్ తెలిపారు. తాను పేద కుటుంబంలో పుట్టినా.. చదువులో వెనుకడుగు వేయలేదని పోటీతత్వంలో పట్టుపట్టి చదివి కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో కొలువు సాధించినట్టు తెలిపారు.

గ్రూప్4 సాధించిన యువతికి ఎమ్మెల్యే సన్మానం

నవతెలంగాణ-బోధన్



సాలూర మండలం మంధర్న గ్రామానికి చెందిన సీహెచ్ నాగనాథ్ పటేల్ కూతురు అయిన సుప్రియ గ్రూప్-4 ఉద్యోగం సాధించింది. దీంతో శుక్రవారం బోధన్ పట్టణంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సుప్రియను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. చిన్నవయసులోనే ఉద్యోగం సాధించినందుకు అభినందనలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సక్రమంగా నిర్వహించాలని, నిబద్ధతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. మైనారిటీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి సుప్రియ ఎంపికైంది. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ చీల శంకర్, హూన్స సొసైటీ చైర్మెన్ మంధర్న రవి తదితరులున్నారు.

బీసీ వెల్ఫేర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా..

నవతెలంగాణ-రెంజల్



మండల కేంద్రానికి చెందిన చుక్క రాజు గౌడ్ కుమారుడు మనిష్ గౌడ్ బీటెక్ పూర్తి చేశాడు. ఈ క్రమంలో గ్రూప్ 4 పరీక్ష రాయగా.. ఉద్యోగం సాధించాడు. బీసీ వెల్ఫేర్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా మనీష్ కుమార్ గౌడ్ ఉద్యోగం సాధించాడు.

తండావాసికి గ్రూపు4..

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



మండలంలోని తలా ప్తాండ గ్రామానికి చెందిన యువకుడు గ్రూప్ 4 ఉద్యోగం సాధించాడు. మున్సిపల్ వార్డు ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. మారుమూల ప్రాంతానికి చెందిన యువకుడు ప్రశాంత్ గ్రూపు4 ఉద్యోగం సాధించడంతో తాండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మూడో ఉద్యోగం

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని మౌలాలి తాండ యువకుడు పవన్ కుమార్ మున్సిపల్ శాఖలో వార్డ్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించాడు. 2020లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించిన ఈ యువకుడు.. 2024లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికై విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన తిరిగి మున్సిపల్ శాఖలో వార్డ్ ఆఫీసర్‌గా ఎంపిక కావడంతో మౌలాలి తాండ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తండ్రి తాపీ మేస్త్రీ.. కొడుకు జూనియర్ అసిస్టెంట్

నవతెలంగాణ-లింగంపేట్



తాపీ మేస్త్రి కొడుకు గ్రూప్ 4 ఉద్యోగం సాధించారు. మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రి దాసరి గోపి కుమారుడు దాసరి యాదగిరి పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్మెంట్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. యాదగిరి గ్రూప్ 4 ఉద్యోగం సాధించడంతో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. కష్టపడి ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు.

కమర్షియల్ టాక్స్ ఉద్యోగం..

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన వెలుమల శివకుమార్ అనే యువకుడు గ్రూప్ ఫోర్‌లో కమర్షియల్ టాక్స్ ఉద్యోగం సాధించినట్టు ఆయన తండ్రి మాజీ ఎంపీటీసీ వెలుమల నరసయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, శ్రద్ధతో చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు.

మాల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక


నియామకపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా మాల సంఘం కార్యవర్గాన్ని కామారెడ్డి పట్టణంలో గల రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మాల సంఘం రాష్ట్ర నాయకులు అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా సంకి రతన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరెడ్డి మైసయ్య, కోశాధికారి మైండ్ల ప్రభాకర్, ఉపాధ్యక్షులు కప్ప సత్యం సిద్దార్ధ్ రాజ్, పంతంగి పెద్ద సాయిలు, వాగ్మారే లక్ష్మణ్, పసుల నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయ్యాల సంతోష్ మాట్లాడుతూ మాలల హక్కుల కోసం, మాలల సమస్యల పట్ల పోరాడటమే ఈ సంఘం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పంతంగి సాయిలు, పోతురాజు సాయిబాబా, పంతంగి పాపయ్య, సాయిలు, రాజు, నరేష్, మైషయ్య, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

సీఇఈర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ల రికవరీ

- బాధితులకు అందించిన ఎస్ఐ



బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ముగ్గురు బాధితులు వేరువేరుగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్‌చేసి స్వాధీనం చేసుకొని శుక్రవారం బాధితులకు అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖలీయుద్దీన్, సాతెలి గ్రామానికి చెందిన నీరుడి సాయిలు, వెల్లుట్ల గ్రామానికి చెందిన రవి ఫోన్‌లను పోగొట్టుకోవడంతో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేసినట్టు తెలిపారు. సెల్‌ఫోన్లు స్వీకరించిన బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారని ఎస్సై మహేష్ తెలిపారు.

ఇండ్ల కోసం ఎదురుచూపులు

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వమైనా మంజూరుచేయాలని వేడుకోలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఏండ్ల నుంచి నిరుపేదలు ఇండ్లకోసం ఎదురుచూస్తేనే ఉన్నారు. ప్రభుత్వాలు మారినా.. పూరిగుడిసెలో జీవనం సాగిస్తున్న తమ బతుకులు మారడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని నిరుపేదలకు మొండిచేయి చూపించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అధికారంలోనున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిరుపేదలు కోరుతున్నారు.

తాడ్వాయి మండల వ్యాప్తంగా 18 గ్రామాలున్నాయి. అయితే మండల వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేద కుటుంబానికి గ్రామానికి సుమారు 100 పైనే ఉంటారు. ఏండ్ల నుంచి సొంత గూడు లేకపోవడంతో వారు ప్రభుత్వం అందజేస్తుందేమోనని ఎదురు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీనిచ్చి విస్మరించింది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు వస్తాయోనని పూరి గుడిసెలో నివసిస్తున్న పేదలు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పేదలకు నివాస గృహాల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీలను నియమించింది. నిక్కచ్చిగా ఎంపిక చేస్తేనే తమకు ఇందిరమ్మ ఇండ్లు దక్కుతాయని నిరుపేదలు అంటున్నారు. తమ పిల్లలు, తాము గత కొన్ని దశాబ్దాల నుంచి పూరి గుడిసెల్లోనే వర్షానికి తడుస్తూ, చలికి వణుకుతూ, ఎండ సైతం లెక్కచేయక కాలం గడుపుతున్నామని చెబుతున్నారు. గత ప్రభుత్వాలు ఉన్నత కుటుంబాలకు మాత్రమే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇచ్చాయని, తమ కుటుంబాలను మాత్రం పట్టించుకోలేదని అంటున్నారు. పదేండ్లకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొందరికి గృహాలు అందాయని, ప్రస్తుతం అదే పార్టీ అధికారంలో ఉండడంతో కొందరు కటిక పేదలు తమకు నివాస గృహాల ఎంపికలో తమ పేర్లు ఉంటాయని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతలోనే తమ తమ పేర్లు జాబితాలో ఉండేలా సంబంధిత అధికారులు చూడాలని కోరుతున్నారు.

దరఖాస్తుల స్వీకరణ..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 28.12.2023 నుంచి 06.01.2024 వరకు 'అభయహస్తం' గ్యారంటీ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం దరఖాస్తులను స్వీకరించింది. అందులో భాగంగా తాడ్వాయి మండల వ్యాప్తంగా మొత్తం 10,927 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా చాలా మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు.


తను నివాసముండే పూరి గుడిసె వద్ద చర్ల పోశవ్వ

ఇల్లు మంజూరు చేయండి



మా తండ్రులకు, మాకూ ఇండ్లు లేవు. రేకుల షెడ్డులో బతుకుతున్నాం. ఇల్లు మంజూరు చేస్తే నిర్మించుకొని కుటుంబంతో కాలం గడుపుతాం. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. - మెట్టు సురేష్

20 ఏండ్లుగా ఎదురు చూస్తున్నాం



గత నాలుగు దశాబ్దాల నుంచి పూరి ఇంట్లో కాలం గడుపుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వ సహకారంతో ఇల్లు మంజూరు చేయాలి. దాంతో సాఫీగా జీవనం గడుపుతాం.

\- చర్ల పోశవ్వ, తాడ్వాయి

ముత్తాతల నుంచి పూరి గుడిసెలోనే



ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే నా జీవిత కల సహకారం అవుతుంది. తాము ముత్తాతల కాల నుంచి పూరి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నాం.

\- పాల్వంచ సాయిలు

మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్ల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన 300 సంవత్సరాల అతి పురాతన విఠలేశ్వర దేవాలయాన్ని కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులతో కలిసి విఠలేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం మండల అధ్యక్షుడు భాస్కర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సొసైటీ డైరెక్టర్ గోపికృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT NIZAMABAD
S.O.P NO. 22 OF 2024

Between:-

1. Sri. Master Lachanna S/o Late. Master Pothanna, Age:54 Yrs, Occ Pvt. Employee R/o. H.No. 3-72/B, Amrad(V), Makloor(M), Nizamabad(D).
2. Sri.Master Srinivas s/o Late Master Pothanna, Age:49 yrs, Occ: Pvt. Employee, R/o H.No. 3-72/, Amrad(V), Makloor(M), Nizamabad(D).
3. Master Sudharshan s/o Late Master Pothanna, Age 42 yrs, Occ: Pvt Employee, R/o H.No.3-72/A, Amrad(V), Makloor (M), Nizamabad(D).

...Petitioners

And

1. The Regional Employees P.F Commissioner-1
2. To whomsoever it may concern

...Respondents

To,

It is informed you that the above named Petitioners filed the above case against you for issuance of "succession certificate" and the same is posted to **19.11.2024** for your appearance at 10.30 AM before The Hon'ble Senior Civil Judge. Nizamabad, you have to appear either in person or through your duly instructed Advocate. If you do not appear the matter will be set exparte and decided on merits.

// BY ORDER OF THE COURT //
Sd/-
D. NAGESHWAR, C. BALAJI
K. SURYA KIRAN
Advocates
Nizamabad-02 :9441479304

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT:: NIZAMABAD.
I.A. No. 1119 of 2024
IN
A.S. No. of 2024

Between:

1. Navathe Suraj, s/o Navathe Chinna Gangadhar, aged 28 years, occ: student, r/o Gangaramanda village, Makloor mandal, Nizamabad district.

...Petitioner/Appellant

And

1. Sri. Navathe Chinna Gangadhar, and another

...Respondent/Plaintiff No.2

To

3. Navathe Karishma D/o Navathe Chinna Gangadhar, aged 28 years, occ: student, r/o H.No. 6-14-64, Namdevwada, Nizamabad.

Whereas above named petitioner/Appellant/plaintiff has made a delay petition against you, You are hereby warned to appear in this court in person by a Pleader duly instructed on this **12th day of December 2024 at 10.30'o clock** in the forenoon, to show cause against the application failing which the said application will be heard and determined exparte.

Take notice that in default of your appearance on the day above mentioned the suit will be determined in your absence.

// BY THE ORDER OF THE COURT //
Sd/-
J. Venkateshwar B.com.LLM.
And N. Santosh, M. Shyam Babu
Advocates
H.No 6-14-32 Namdevwada,
Nizamabad
Cell No. 9866228425

PUBLIC NOTICE
TO WHOM SO EVER IT MAY CONCERN

Public are hereby informed that my client Smt. Anuganti Manjula W/o Anuganti Subhash Goud, Aged about 52 Yrs, Occ: Housewife R/o H.No.2-74/2, Mamidipally(v), Makloor Mandal, Nizamabad District, have entered into Agreement of sale with Sri Janaki Ram Kapukari S/o Ganapathi Kapukari Aged about 39 Yrs Occ: Pvt Employee Resident of H.No.2-74/4, MAMIDIPALLY Village, Makloor Mandal, Nizamabad for purchase of below mentioned scheduled property and has paid first advance of part sale consideration on **14.11.2024** and the below mentioned scheduled property is due to be registered after due payment. So, I hereby call upon General public or firm or company or any other individual person who is any claim in the said property may come forward with all the documents appurtenant thereto, expressing objections if any, within **(5) days** of this public notice, failing which it is deemed for all purposed the below mentioned property is free from all encumbrances and my client will proceed with the execution of sale deed and any objection later will not be entertained.

SCHEDULE OF PROPERTY

Agricultural land bearing Sy No.247/1 Khatha No. 563, Pass book No.T1111010243 an extent of Ac.0.2600 gts situated at Mamidipally village Shivar of Makloor Mandal Nizamabad District as bounded by:-

NORTH: land of B.Janardhan
SOUTH: land of V. Prabakar
EAST: land of Aloor Peddulu
WEST: land of Tarak kishan

Sd/-
D. NAGESHWAR,
C. BALAJI
K.SURYA KIRAN
Advocates, Nizamabad. R/o
H.No.6-8-2Namdevteada,
Nizamabad-02:9441479304